ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 15.07.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా పై అసెంబ్లీలో ప్రత్యేకంగా చర్చ చేపెడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.
2. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకుంటున్న అనర్హులకు సంబంధించి ఎలాంటి నోటీసులు ఇవ్వొద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు.
3. వర్షాకాలంలో గ్రామాల్లో అంటు వ్యాధులు వ్యాపించకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
4. రాగల ఐదు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఓమోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

MALLU BHATTI VIKRAMARKA

రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా పై అసెంబ్లీలో ప్రత్యేకంగా చర్చ చేపడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈ రోజు ఆయన హనుమకొండ జిల్లాలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో రైతు భరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, కొండా సురేఖ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... వరంగల్ నుంచే రాహుల్ గాంధీ రైతు భరోసా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని చెప్పారు. ఆగస్టు నాటికి రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రైతులకు బీమా సౌకర్యం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యత్నిస్తున్నారని ఆయన తెలిపారు.

DESK

WELFARE SCHEMES CS SANTHI KUMARI

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుకుంటున్న అనర్హులకు సంబంధించి ఎలాంటి నోటీసులు ఇవ్వొద్దని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలను అర్హులకే సమర్ధవంతంగా అందేలా .....పథకాల అమలు తీరును క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆమె నిన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. సంక్షేమ పథకాలు పొందుతున్న అనర్హులను గుర్తించి, రికవరీ చేసే విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తుందని.... అప్పటివరకు అనర్హులకు రికవరీ నోటీసులు జారీ చేయొద్దని శాంతి కుమారి అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలకు, జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు.

DESK

KMM PONGULETI ON RAINS

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు గ్రామాల్లో అంటు వ్యాధులు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈరోజు ఆయన ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని జల్లెపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా విష జ్వరాలు వ్యాపించడంతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖా న్ తో కలిసి మంత్రి గ్రామంలో పర్యటించి వైద్య శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో రహదారులు.... కాలువలను మంత్రి పరిశీలించారు. నీళ్ళు నిల్వ ఉండకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా .....సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య సేవలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు.

PTC KMM

MBNR MINISTERS TOUR

మహబూబ్ నగర్ జిల్లా లో రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.... పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో 56 కోట్ల రూపాయలతో నిర్మించే బాలా నగర్ --గంగాపూర్ బి.టి డబుల్ రోడ్డు పనులకు స్థానిక బిజెపి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తో కలిసి మంత్రులు ఈ రోజు భూమి పూజ చేశారు... అనంతరం రాజాపూర్ మండలంలో రాజాపూర్ నుంచి ఇదికాలపల్లి వరకు 30 కోట్ల రూపాయలతో చేపట్టిన డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

STRINGER MBNR

PONNAM VANA MAHOTSAVAM

మొక్కలు నాటటం...వన సంరక్షణ అనేది ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు ఆయన కరీంనగర్ జిల్లా శాతవాహనా యూనివర్సిటీలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటంతో పాటు పచ్చదనం

పరిశుభ్రత ఉండాలంటే చెట్లు నాటడం చాల అవసరం అని అన్నారు. కరీంనగర్ జిల్లాలో 43 లక్షల మొక్కలు నాటలని లక్ష్యంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

PTC KRMNR

PONNAM ON GURUKULALU

ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన తమ పిల్లలను గురుకుల డిగ్రీ కళాశాలల్లో చేర్పించాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థుల తల్లి తండ్రులను కోరారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా, అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేలా బీసీ స్టూడెంట్స్ కోసం డిగ్రీ కోర్సులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 29 డిగ్రీ గురుకుల కాలేజీలు ఉన్నాయని ...వాటి ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కోర్సులు అందిస్తున్నామని నిన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. విద్యతో పాటు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణను డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే ఇస్తున్నామని...... ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

DESK

PALAMURU RANGAREDDY MLA S

రంగారెడ్డి – పాలమూరు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని రంగా రెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ శాసన సభ్యులు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డిని కోరారు. జిల్లాకు చెందిన శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకర్ లు నిన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందచేశారు.

DESK

WNP SOUND BYTE ON NRPT

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంపూర్ణత అభియాన్ ద్వారా వచ్చే మూడు నెలలో నారాయణ పేట జిల్లాలోని మట్టి నమూనాలను సేకరించి రైతులను చైతన్యం చేసి శాస్త్రీయ వ్యవసాయం వైపు మళ్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసామని నారాయణ పేట జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ ఆకాశవాణికి తెలిపారు.

(సౌండ్ బైట్ : జాన్ సుధాకర్,జిల్లా వ్యవసాయ అధికారి,నారాయణపేట)

పిటిసి వనపర్తి

డిఎస్సీ

డిఎస్సీ పరీక్ష తేది సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకూ హాల్ టిక్కెట్లు పొందని అభ్యర్థులు డౌన్ లోడ్ చేసుకోవాలని ఉద్యోగార్థులను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ నెల 11వ తేది నుంచి ఆన్ లైన్ లో హాల్ టికెట్లు అందుబాటులో ఉన్నాయని డౌన్ లోడ్ చేసుకోనివారు అధికారిక వెబ్ సైట్ schooled.telangana.gov.in నుంచి తీసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు ఆన్ లైన్ విధానంలో డి.ఎస్.సి పరీక్షలు నిర్వహించనున్న విషయం తెలిసిందే.

పి.ఎన్

MBNR BUS ACCIDENT

మహబూబ్ నగర్ జిల్లాలో నిన్న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 మందికి గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సు మంటలు చెలరేగి కాలిపోయింది. జాతీయ రహదారి 44 పై జడ్చర్ల మండలం బురెడ్డిపల్లి సమీపంలో ఏపీఎస్ ఆర్టీసి బస్సు -- డీసీఎం వ్యాన్ ఢీకొట్టిన ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమైంది. 8 మంది ప్రయాణికులకు గాయలయ్యాయి. గాయపడిన వారిని మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆర్టీసీ బస్సు మధ్య రాత్రి హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరానికి బయలుదేరింది. జడ్చర్ల సమీపంలో మలుపు వద్ద ఓ డీసీఎం వ్యాన్ ను బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సు అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటు పలువురు ప్రయాణికులకు తీవ్రంగా గాయాలయ్యాయి.

STRINGGER MBNR

TELANGANA RAINS

రాగల ఐదు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఓమోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిజామాబాద్, వికారాబాద్ సంగారెడ్డి మెదక్ కామారెడ్డి జిల్లాలలో ఈరోజు భారీ నుంచి అతిభారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. నైరుతి రుతుపవనాల విస్తరణకు తోడు..

ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి ఐదు రోజులు పాటు వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. వర్షాలు కురిసే జిల్లాలలో ఉరుములు మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

IMD

RAINS LEAD DANA KISHORE

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ , ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్, విపత్తు నిర్వహణ అధికారులతో సమీక్షిస్తూ, నగర పౌరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరం అయిన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలనీ, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, పరిస్థితుల్ని చక్కదిద్దాలని దాన కిషోర్ ఆదేశించారు.

MSL

PROJECTS FLOOD WATER

ఎగువన కురిసిన వర్షాలతో కర్నాటకలో కృష్ణా నదిపై నిర్మించిన ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఆల్మట్టి డ్యాం నుంచి నిన్న రాత్రి నీరు కిందకు విడుదల చేశారు. ప్రస్తుతం ఆల్మట్టి దగ్గర 517.52 మీటర్ల ఎత్తున నీటిని నిల్వ చేసి 15 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు కిందకి వదులుతున్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 28 వేల 130 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తున్నది. నారాయణపూర్ డ్యాంలో 37.64 టీఎంసీలకు గాను 25.815 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 3వేల 413 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. త్వరలో కర్ణాటక లోని నీటి ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటాయని, దిగువకు నీరు విడుదల చేసే అవకాశం ఉందని జూరాల ప్రాజెక్ట్ అధికారులు అంచనా వేస్తున్నారు.

DESK

GHMC COMMISSIONER

హైదరాబాద్ లో వర్షాల కారణంగా  పలు చోట్ల నిలిచిపోయిన నీటి గుంతల వద్ద సంపుల నిర్మాణాలకు అవసరమయిన ప్రక్రియను వేగంగా చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆమ్రపాలి కాట జోనల్ అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరం అయిన టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. GHMC పరిధిలోని అంశాలను అధికారులతో సమీక్షిస్తూ, శేరిలింగంపల్లి జోన్ లో పారిశుధ్య ప్రక్రియలను నమూనా గా చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమ భవన నిర్మాణాలపై దృష్టి పెట్టి నిలువరించాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.  డెంగ్యూ వ్యాధి సోకిన వ్యక్తుల సమాచారం రోజు GHMC కేంద్ర కార్యాలయానికి అందెల చర్యలు తీసుకోవాలన్నారు.

MSL